పదవ తరగతి
భౌతిక శాస్త్రము
పీరియడ్ పథకములు

# అధ్యాయం - 03 : కాంతి పరావర్తనం

**పీరియడ్ పథకము-02 :** అతి దగ్గర దూరం కనుగొనడం - కాంతి మార్గం
సమతల దర్పణం తో ప్రతిబింబం కనుగొనుట - కృత్యం

| విషయ విశ్లేషణ | తరగతి గది వాతావరణము | బోధనాభ్యసన పరికరములు |
| --- | --- | --- |
| **కాంతి పరావర్తనానికి అతి దగ్గర దూరాన్ని కనుగొనుట:**<br><br><br>కాకి నేలపై ఏ స్థానం నుండైనా ఒక ధాన్యపు గింజను తీసుకుని, మొదటి చెట్టు పై A నుండి రెండవ చెట్టుపై B వద్దకు చేరాలి. అతి తక్కువ సమయంలో చేరాలి. సాధ్యమైన మార్గాల పొడవులను పోల్చుదాం.<br>ACG మార్గం పొడవు = ACB మార్గం పొడవు<br>ADB మార్గం పొడవు = ADG మార్గం పొడవు<br>AEB మార్గం పొడవు = AEG మార్గం పొడవు<br>AFB మార్గం పొడవు = AFG మార్గం పొడవు<br>తక్కువ పొడవు గల మార్గం AEG, ఎందుకనగా ఆ మార్గం A మరియు G ల మధ్య సరళ రేఖా మార్గం. nagamurthy.weebly.com | **వివరణ:** కాంతి పరావర్తనానికి దగ్గరి దూరాన్ని కనుగొనుట.(కాకి సమస్యను సాధించుట ద్వారా).<br>చెట్టు మీద 'A'బిందువు వద్ద తెలివైన కాకి ఉందనుకుందాం. నేలపై కొంత ధాన్యం ఉందనుకుందాం. కాకి తాను ఉన్న చెట్టుకు ఎదురుగా ఉన్న మరో చెట్టు పైకి చేరాలనుకుంది. కనీసం ఒక ధాన్యపు గింజనైనా తీసుకుని వెళ్ళాలనుకుంది. కాకి ఏ ధాన్యపు గింజను తీసికోవాలి?<br>nagamurthy.weebly.com<br>**చర్చ :** కాకి ప్రయాణించగల దగ్గరి మార్గం గురించి మరియు కాంతి పరావర్తనం గురించి. | Chart |
| <br><br>E బిందువు వద్ద EE' లంబాన్ని గీయాలి.<br>AEE' కోణం (1 వ కోణం) = E'EB కోణం (2 వ కోణం). | | |
| **ఫెర్మాట్ సూత్రము:** పై సందర్భంలో కాకి వలెనే, కాంతి కూడా ప్రయాణించడానికి తక్కువ సమయం పట్టే మార్గాన్ని ఎంపిక చేసుకుంటుంది. ఈ సూత్రాన్ని మొదట తెలిపినది పియరీ.డి.ఫెర్మాట్. ఈయన ఫ్రెంచ్ న్యాయవాది మరియు గణిత శాస్త్రవేత్త.<br>ఈ సూత్రం కాంతి పరావర్తనానికి కూడా వర్తిస్తుంది. ఏదైనా ఉపరితలం నుండి కాంతి పరావర్తనం చెందితే , ఆ కాంతి తక్కువ సమయం పట్టే మార్గంలో ప్రయాణిస్తుంది.<br>అందువల్లనే పతన కోణం, పరావర్తన కోణానికి సమానంగా ఉంటుంది. | **చర్చ :** కాకి ప్రయాణించగల దగ్గరి మార్గం గురించి మరియు కాంతి పరావర్తనం గురించి. | |
| **సమతల దర్పణం ద్వారా ఏర్పడే ప్రతిబింబాలను కనుగొనుట**<br> | **కృత్యం-5:** పటంలో చూపిన బొమ్మలు రావాలంటే బొమ్మలో ఏ భాగం వద్ద దర్పణాన్ని ఉంచాలి?<br><br>పటం పై సమతల దర్పణాన్ని ఉంచి పరిశీలించాలి. | సమతల దర్పణం<br>బొమ్మలున్న కాగితం<br> |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com